సాక్షి
చిత్తూరు
గురువారం ၊ 2 ၊ మే ၊ 2024



వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం

సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి రోజా తెలిపారు. - 8లో



వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ

జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన నేతలు భారీగా వైఎస్సార్‌సీపీలో చేరారు. - 8లో



కాణిపాకంలో పెరుగుతున్న రద్దీ

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామి ఆలయానికి భక్తుల సంఖ్య భారీగా పెరుగుతోంది. - 8లో

న్యూస్‌రీల్

గిరిజన గురుకులంలో మూడో తరగతి అడ్మిషన్లు

చిత్తూరు కలెక్టరేట్ : ఉమ్మడి జిల్లాలోని గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో (అన్ని వర్గాల విద్యార్థులు) మూడో తరగతిలో అడ్మిషన్లకు ఆసక్తిగలవారు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మూర్తి తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 2024–25 విద్యాసంవత్సరానికి మూడో తరగతి (ఇంగ్లిష్ మీడియం)లో ప్రవేశానికి నోటిఫికేషన్ జారీచేశామన్నారు. జిల్లాలోని 10 గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతోందని చెప్పారు. చిత్తూరు, తిరుపతి, పుంగనూరులో(బాలికలు), శ్రీకాళహస్తి, పుత్తూరు, బంగారుపాళ్యం, రామకుప్పం, మదనపల్లె, పీలేరు, తంబళ్లపల్లెలో (బాలురు) గిరిజన పాఠశాలలున్నట్లు వివరించారు. ఈ నెల 20వ తేదీ వరకు అడ్మిషన్ల ప్రక్రియ జరుగుతుందన్నారు. ప్రతి పాఠశాలలో 40 సీట్లు (ఎస్టీలు-32, ఎస్సీలు- 5, బీసీలు-2, ఓసీలు-1సీటు) ఉంటాయన్నారు. నాలుగు నుంచి తొమ్మిదో తరగతి వరకు బ్యాక్‌లాగ్ (మిగిలి ఉన్న) సీట్ల భర్తీ చేస్తున్నట్లు వెల్లడించారు. ఖాళీలకంటే ఎక్కువ దరఖాస్తులు వస్తే కలెక్టరేట్‌లోని జిల్లా గిరిజన సంక్షేమ కార్యాలయంలో లాటరీ పద్ధతిలో సీట్లు కేటాయించడం జరుగుతుందన్నారు. అర్హులైన విద్యార్థులు తమ దరఖాస్తులను ఆయా పాఠశాలల ప్రిన్సిపాళ్లకు అందజేయాలనికోరారు. ఇతర వివరాలకు 94909 57021 నంబర్‌లో సంప్రదించాలని సూచించారు.

పకడ్బందీగా ర్యాండమైజేషన్



ర్యాండమైజేషన్ ప్రక్రియను పర్యవేక్షిస్తున్న జేసీ శ్రీనివాసులు

చిత్తూరు కలెక్టరేట్ : ఈవీఎంల రెండో విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను బుధవారం పకడ్బందీగా నిర్వహించినట్లు జేసీ శ్రీనివాసులు వెల్లడించారు.కలెక్టరేట్‌లో రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో ర్యాండమైజేషన్ చేపట్టారు. జేసీ మాట్లాడుతూ గతంలో తొలి విడత ఈవీఎంల ర్యాండమైజేషన్ కలెక్టరేట్‌లో గోడౌన్‌లో నిర్వహించడం జరిగిందన్నారు. ప్రస్తుతం రెండో విడత ర్యాండమైజేషన్‌ను కంప్యూటర్‌లో చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో చిత్తూరు అసెంబ్లీ, పార్లమెంట్‌కు ఈవీఎంలను కేటాయించినట్లు చెప్పారు. నియోజకవర్గంలో 226 పోలింగ్ కేంద్రాలున్నట్లు తెలిపారు. ఇందులో బ్యాలెట్ యూనిట్‌లు 226, కంట్రోల్ యూనిట్‌లు 226, వీవీప్యాట్‌లు 226లను ర్యాండమైజేషన్ చేసి పోలింగ్ కేంద్రాలకు కేటాయించామన్నారు. 20 శాతం రిజర్వులో ఉంచినట్లు చెప్పారు. అనంతరం వాటిని కలెక్టరేట్ నుంచి పీవీకేఎన్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్‌రూమ్‌కు తరలించామని వెల్లడించారు.

తొలిరోజు 62,735 మందికి పింఛన్

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలో మొత్తం 2,72,867 మందికి పింఛన్ పంపిణీ చేయాల్సి ఉండగా, బుధవారం సాయంత్రం 6 గంటల వరకు 62,735 మందికి నగదు అందించినట్లు డీఆర్‌డీఏ అధికారులు వెల్లడించారు. 22.99 శాతం పింఛన్ల పంపిణీ పూర్తి అయినట్లు వివరించారు.

విపత్తుల నిర్వహణపై మాక్‌డ్రిల్

చిత్తూరు రూరల్(కాణిపాకం): నగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో బుధవారం జిల్లావైద్య ఆరోగ్యశాఖ అధికారులు విపత్తుల నిర్వహణపై మాక్‌డ్రిల్ నిర్వహించారు. ఆకస్మాత్తుగా అగ్ని ప్రమాదాలు సంభవిస్తే ఎలా స్పందించాలో ప్రయోగాత్మకంగా వివరించారు. అనంతరం ఆస్పత్రి నిర్వహణ, నిబంధనల మేరకు పాటిస్తున్నారా..లేదా అనే విషయాలపై డీఎంహెచ్ ప్రభావతీదేవి ఆరా తీశారు. కార్యక్రమంలోడీఐఓ రవిరాజు, అధికారులు అనిల్, జార్జ్, గుణశేఖర్ పాల్గొన్నారు.

ఛాత్రోపాధ్యాయులకు ఘనంగా వీడ్కోలు



మాట్లాడుతున్న కళాశాల ప్రిన్సిపల్ శేఖర్

కార్వేటినగరం : మండలంలోని డైట్ కళాశాలలో బుధవారం ఛాత్రోపాధ్యాయుల వీడ్కోలు సమావేశం నిర్వహించారు. జిల్లా విద్యాశిక్షణా సంస్థ కళాశాల ప్రిన్సిపాల్ శేఖర్ మాట్లాడుతూ అన్ని వృత్తుల్లోకి ఉపాధ్యాయ వృత్తి ఉత్తమమైందని తెలిపారు. ఛాత్రోపాధ్యాయులు దీక్ష, పట్టుదలతో చదివి ప్రభుత్వం త్వరలో నిర్వహించే డీఎస్సీలో ప్రతిభ సాధించి గురువులుగా నవ సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కోరారు.అనంతరం పలువురు అధ్యాపకులు మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తి గొప్పతనాన్ని అభివర్ణించారు. అలాగే 44 ఏళ్ల సర్వీసు పూర్తి చేసుకుని డైట్ కళాశాలలో ఉద్యోగ విరమణ చేయనున్న శ్రీనివాసులును ఘనంగా సత్కరించారు.

బాబు ఏడి పింఛెన్

గతంలో ఒకటో తేదీ వచ్చిందంటే పండుటాకులకు పండుగ వచ్చేది. వేకువనే వలంటీర్ ద్వారా పింఛన్ సొమ్ము చేతికి అందేది. అవ్వాతాతల మోము ఆనందంతో వికసించేది. నెలంతా వారి మందులు.. ఇతర ఖర్చులకు ఎవరి దగ్గరా చేయిచాపాల్సిన అవసరం ఉండేది కాదు. అయితే ఇప్పుడు ఒకటో తేదీ వచ్చిందంటే పెన్షన్ కోసం లబ్ధిదారుల్లో టెన్షన్ మొదలవుతోంది. ఎక్కడికి వెళ్లి డబ్బులు తీసుకోవాలో తెలియని పరిస్థితి. ఎన్ని రోజులు ఎదురుచూడాలో అర్థం కాని దుస్థితి. ఈ దురవస్థకు కారణమైన టీడీపీ.. జనసేనపై పింఛన్‌దార్లు మండిపడుతున్నారు. ఈ వయసులో తమను కష్టాలు పాలు చేశారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

- అవ్వాతాతలకు తప్పని అవస్థలు
- సచివాలయానికి వెళ్లాలో.. బ్యాంకు వెళ్లాలో తెలియక ఇబ్బందులు
- మండే ఎండల్లో ఇక్కట్ల పాలవుతున్న పండుటాకులు



పింఛన్ యాడ తీసుకోవాల సామీ..?

ఏమినా....వలంటీర్లు రావడం లేదే..గతంలో పొద్దుపొద్దునే పింఛన్లు ఇచ్చిపోతా ఉండేవారు. కోడి కుసేకు ముందే ఇంటి కాడికి వచ్చి వలంటీర్లే పిలస్తా ఉండేవారు. ఇప్పుడేమి నో..ఇట్టా అయింది. ఏమి సేద్దాం.. ముసలోళ్లతో రాజకీయం చేస్తా ఉండారు వలంటీర్లు పింఛన్ ఇస్తే ఆ పార్టీకి ఓట్లు అడుగుతారని చంద్రబాబు ఇట్టా చేసినాడమ్మా. ఏమిరా..వీళ్ల ముసులోళ్ల కదా..ఇట్టా సేస్తే ఎట్టా..అని ఆలోచించుండాలి.. వాళ్లకేమమ్మా..ఓట్లే చూస్తుండారు. మనోళ్ల కష్టాలు చూడ్లేదు. పోయినా నెల ఆ ఆఫీసు కాడ కాసుకొని ఉన్నా. ఎండలో నిలబడి..కాళ్లు అంటుకున్నాయ్. కాసుకొని..కాసుకొని నీరసం వచ్చేసినాది. ఆ కాడికి డబ్బులు అయిపోయినాది రేపు రా అనేసినారు. ఎందుకు సెబుతావో ఆ బాధ. ఈ నెల కూడా ఇట్టే చేసినారు. నేను బ్యాంకుకు పోవాలంటా..ఆడా డబ్బులు ఎప్పుడు పడతాదో..వస్తాదో..రాదో..అయోమయంగా ఉండాది. ఏం చేసేదీ..చంద్రబాబు ఇట్టా చేసినాడు. అందుకే ఇట్టా యాడస్తా ఉండాం..దేవుడా ఈ కష్టాలు మా కొద్దయ్యా సామీ.

మా అవస్థలు వాళ్లకేం తెలుస్తుంది



మా అవస్థలు టీడీపీ, జనసేన, బీజేపీ వాళ్లకేం తెలుస్తుందయ్యా. ఆ నాయకులు ఏసీలో ఉంటారు కదా....మా బాధలు ఎందుకు అర్థం చేసుకుంటారు. మండుటెండలో పింఛన్ కోసం సచివాలయం వద్దకు వెళ్లా. తీరా చూస్తే అక్కడ నుంచి బ్యాంకుకు వెళ్లమన్నారు. మళ్లీ ఎండలోనే మా ఇంటి కొచ్చి బ్యాంకు అకౌంట్ పుస్తకం కోసం మూడు గంటల పాటు వెతికా. ఎక్కడపెట్టానో తెలియనేలేదు. చాలా సేపు వెతికాక బ్యాంకు అకౌంట్ పుస్తకం దొరికింది. అది తీసుకుని మళ్లీ బ్యాంకు వద్దకు వెళ్లాను. తీరా అక్కడకు వెళితే సెలవు అని చెప్పారు. గత ఐదేళ్లుగా ఏ బాధా లేకుండా మా ఇంటి వద్దనే ఒకటో తేదీన వలంటీర్ వచ్చి పింఛన్ ఇచ్చి వెళ్లేవాడు. లేని పోని ఆరోపణలు చేసి ఆ కూటమి నాయకులు మాకు ఈ పరిస్థితి తెచ్చిపెట్టారు. వృద్ధులపై చంద్రబాబు నాయుడుకు ఎందుకింత కక్ష. మా శాపం కచ్చితంగా తగులుతుంది.

– మౌలాబాషా, వినాయకపురం, చిత్తూరు

ముసలోళ్ల ఉసురు పోసుకుంటున్నారు



చంద్రబాబునాయుడు పింఛన్ల పంపిణీకి అడ్డుపడి ముసిలోళ్ల ఉసురు పోసుకొంటున్నారు. షుగర్‌వ్యాధితో బాధపడుతూ కాలుకు గాయమైంది. బయట ఎక్కడా తిరగలేను. ఒకటో తేదీ పింఛను డబ్బులు వస్తే ఆస్పత్రికి పోయి వైద్యం చేయించుకోవాలనుకున్నా. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పుణ్యమా అని ప్రతి నెలా పొద్దుపుట్టకు ముందే తలుపు తట్టి వలంటీర్లు డబ్బులు తీసుకోమ్మని ఇచ్చేవారు. ఇప్పుడు నడవలేని ముసలోడిని బ్యాంకులో డబ్బులు వేస్తే ఎలా వెళ్లి తీసుకోవాలి. ఈ గోడు చంద్రబాబుకు తప్పక తగులుతుంది.

– దబుల్‌రెడ్డి, టి.పుత్తూరు

మా ఉసురు తగులుతుంది



ఈ వయసులో ఇంటి నుంచి బయటకు రావాలంటే కష్టంగా ఉంది. ఈ ఎండలో బ్యాంకుకు వెళ్లి నగదు తీసుకోవాలంటే నరకమే. గతంలో వలంటీర్లు ఇంటికి వచ్చి పింఛన్ ఇచ్చినప్పుడు బాగుండేది. చంద్రబాబుకు మాలాంటి ముసలోళ్లపైన పగ ఎందుకు. మా ఉసురు ఉరికే పోదు. కచ్చితంగా తగులుతుంది. ఆయన కాలంలో పింఛన్ల కోసం అవస్థ పడ్డాం. ఇప్పుడు ఆయన వల్ల మళ్లీ కష్టాలు పడుతున్నాం.

–నూర్జహాన్, తేనబండ, చిత్తూరు

ఎందుకయ్యా మమ్మల్ని బాధపెట్టేది



ఒకటో తారీఖు వచ్చిందంటే చాలు ఇంటి వద్దకొచ్చి పింఛను సొమ్ము ఇచ్చే వలంటీర్లను తీసేశారు. ఇప్పుడు బ్యాంకుల కాడికి పోవాలంట. ఈ ఎండకి ఎన్ని కష్టాలు పడాలో.మాలాంటి వారిని కష్టపెట్టే వాళ్లకు మంచి జరగదు. అయినా మాపై చంద్రబాబుకు ఎందుకు అంత కోపం. తప్పుతుందా ఎవరినైనా తోడు బెట్టుకొని బ్యాంకు పోయిరావాల.

– మునస్వామి, పలమనేరు

ఈ ఎండల్లో ఎంత పని చేశారు సామీ..



చంద్రబాబుకు చేసిన పనికి మాలాంటి వోళ్లకు ఇబ్బంది తప్పడంలేదు. ఈ ఎండల్లో బ్యాంకుల వద్ద ఎంతసేపు కాయాల్నో. వలంటీర్లను తీపించేసి, ఇంటి వద్దకు పింఛను రాకుండా చేశారు. సచివాలయంలో ఇస్తాన్న పింఛన్ ఇప్పుడు బ్యాంకులోకి వేస్తామంటున్నారు. పింఛను డబ్బు ఇంటికాడికి వచ్చి ఇచ్చేదానికి ఓటుకు ఏమైనా సంబంధమా. మాలాంటి పింఛన్‌దారుల బాధ ఊరికేపోదు.

– జయమ్మ, సముద్రపల్లె, పలమనేరు మండలం

బాబు నిర్వాకమే



పింఛన్లు ఇంటి వద్దే అందకపోవడానికి చంద్రబాబు నిర్వాకమే కారణమని బలంగా నమ్ముతున్నాం. వలంటర్ వ్యవస్థ వచ్చినప్పటి నుంచి గత ఐదేళ్లుగా ఏనాడూ పింఛన్ల కోసం ఇబ్బంది పడింది లేదు. ఒకటో తేదీనే ఠంఛన్‌గా ఇంటి వద్దే ఉదయాన్నే అందేది. గత నెల నుంచే మాకు కష్టాలు మొదలయ్యాయి. ఈ ఎండల్లో పింఛన్ కోసం ఎక్కడెక్కడో తిరగాల్సి వస్తోంది. ముసలోళ్లకి ఇది ఇబ్బంది కాదా..మా ఉసురు ఊరికే పోదు.

–మునెమ్మ, భట్టువారిపల్లె, సదుం మండలం

ఎక్కడకు వెళ్లాలో తెలియదు



ప్రతినెలా ఒకటో తేదీన వలంటీర్లు ఇంటి వద్దకే వచ్చి పింఛన్‌ను ఇస్తుండేవారు. ఇప్పుడు సచివాలయానికి వెళితే బ్యాంక్ అకౌంట్లో పడుతుంది అని చెప్పారు. నేను పదేళ్ల క్రితం బ్యాంక్ ఖాతా తెరిచా. ఇప్పటివరకు బ్యాంక్‌లో లావాదేవీలు జరపలేదు. నాకు రావలసిన పింఛన్ సొమ్ము ఎక్కడ ఉందో తెలియడం లేదు. ఇదంతా చంద్రబాబునాయుడే చేస్తున్నాడని చెబుతున్నారు. మాలాంటి ముసలోళ్లని ఇలా చేస్తే మా ఉసురు తప్పక తగులుతుంది.

– చిన్నపొన్ను, గుడిపాల

తిప్పలు పడుతున్నాం



ప్రతి నెలా ఒకటో తేదీన వలంటీర్ ఇంటికే వచ్చి పెన్షన్ అందించేవాడు. టీడీపీ వాళ్లు ఫిర్యాదు చేశారని గత నెల నుంచి వలంటీర్ రావడం లేదు. సచివాలయాల వద్ద తీసుకోవాలన్నారు. అక్కడ కాపుకాసి తీసుకున్నాం. ఇప్పుడేమో అకౌంట్‌లో వేస్తామని, సచివాలయ సిబ్బంది ఇస్తారని ఇలా రకరకాలుగా చెబుతున్నారు. నాకు బ్యాంకు ఖాతా ఉంది. డబ్బు వచ్చిందో లేదో కూడా తెలియదు. బ్యాంకు వెళ్లి తెలుసుకుందాం అంటే సెలవు అన్నారు. హాయిగా ఇంటి వద్దకు చేరే పెన్షన్‌ను ఇప్పుడు తీసుకునేందుకు తిప్పలు పడాల్సి వస్తోంది. నేత పనిపై జీవించే వాడిని పనులు ఆపేసి బ్యాంకులకు తిరిగే పరిస్థితి వచ్చింది.

– వీఆర్ షణ్ముగం, కొత్తపేట

బాబు మేనిఫెస్టోను జనం నమ్మరు



మాట్లాడుతున్న మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పక్కన అనీషారెడ్డి, శ్రీనాథరెడ్డి

- సీఎం వైఎస్ జగన్ చేసేదే చెప్తారు
- హామీ ఇస్తే కచ్చితంగా అమలు చేస్తారు
- మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి

పుంగనూరు : ఎన్నికల్లో ఓటర్లను ప్రలోభాలకు గురి చేసేందుకు చంద్రబాబు తయారు చేసిన మేనిఫెస్టోను జనం నమ్మరని, అందుకే బీజేపీ దూరంగా ఉందని మంత్రి, పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్పష్టం చేశారు. బుధవారం పట్టణంలోని హైస్కూల్‌వీధి , ఏవీ రావు వీధి, తాటిమాకులపాళెంలో శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డితో కలసి ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం విలేకర్లతో మాట్లాడారు. కూటమి మేనిఫెస్టోను బీజేపీ నిరాకరించినట్లు అర్థమవుతోందన్నారు. అమలు చేయలేని హామీలతో మోసగించేందుకు పవన్, చంద్రబాబు తయారు చేసిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మే ప్రసక్తి లేదని తెలిపారు. చంద్రబాబుకు అధికారం వచ్చినట్లు , రాజధానిని నిర్మించినట్లు లోకేష్ పగటి కలలు కంటున్నారన్నారు. రాజధాని పేరుతో భూదోపిడికి లోకేష్ స్కెచ్ వేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు చేస్తారన్నారు. ఎన్నికల మేనిఫెస్టోను భగవద్గీత, ఖురాన్ , బైబిల్ లాంటి పవిత్రమైన గ్రంథాలుగా వైఎస్సార్‌సీపీ భావిస్తుందని వెల్లడించారు. ఐదేళ్లలో సంక్షేమం, అభివృద్ధిని రెండు కళ్లలా చేపట్టడం జరిగిందన్నారు. రాష్ట్రంలో కులమతాలకు , పార్టీలకు అతీతంగా పేదరికమే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు అందించామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన కొనసాగించారని , సచివాలయ వ్యవస్థను, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ, 108, 104 లను ఆదర్శంగా తీసుకుని పలు రాష్ట్రాలలో అమలు చేసేందుకు చర్యలు చేపట్టారని తెలిపారు. కూటమి అభ్యర్థులకు ఓట్లు వేస్తే శాంతి భద్రతలకు విఘాతం కలుగుతుందని స్పష్టం చేశారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిని రెండవ సారి ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యే అభ్యర్థులను, ఎంపీ అభ్యర్థులకు రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి గెలిపించాలన్నారు. రాబోయే ఐదేళ్లలో వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి పాలన ఎంతో గొప్పగా సాగుతుందో మరోసారి గమనించాలని కోరారు. మాట చెబితే మడమ తిప్పకుండా ప్రజలను ఆదుకుంటున్న ఏకైక నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిన అని, ఆయనకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, రాష్ట్ర జానపదకళల సంస్థ చైర్మన్ కొండవీటి నాగభూషణం, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ అమ్ము, సీమ జిల్లాల మైనారిటీ సెల్ ఇన్‌చార్జ్ ఫక్రుద్దీన్‌షరీఫ్ పాల్గొన్నారు.

పోస్టల్‌బ్యాలెట్ ఉపయోగించుకోండి

- 5, 6 తేదీల్లో వినియోగించుకోవాలి
- పెసిలిటేషన్ సెంటర్ల ఏర్పాటు
- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షణ్మోహన్ వెల్లడి



మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి షణ్మోహన్

చిత్తూరు కలెక్టరేట్: జిల్లావ్యాప్తంగా ఎన్నికల విధుల్లో, అత్యవసర శాఖల్లో పనిచేసే ఉద్యోగులు పోస్టల్‌బ్యాలెట్‌ను ఉపయోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షణ్మోహన్ సూచించారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేపట్టామన్నారు. జిల్లాలో ఈనెల 5 వ తేదీన (ఎన్నికల విధుల్లో ఉండే ప్రిసైడింగ్ ఆఫీసర్లు, అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, ఇతర పోలింగ్ సిబ్బంది), ఈ నెల 6 వ తేదీన (పోలీస్, ఇతర అత్యవసర శాఖల్లో పనిచేస్తున్న ఉద్యోగులు, వీడియోగ్రాఫర్లు, డ్రైవర్లు) పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇందుకు జిల్లా వ్యాప్తంగా ఆయా నియోజకవర్గాల్లో పెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పుంగనూరులో (బసవరాజ ప్రభుత్వ ఉన్నత పాఠశాల), నగరిలో (జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల, పుత్తూరు), జీడీనెల్లూరులో (ప్రాథమిక పాఠశాల, జీడీ నెల్లూరు), చిత్తూరులో (పీవీకేఎన్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల), పూతలపట్టులో (జెడ్పీ హైస్కూల్, పూతలపట్టు), పలమనేరులో (ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పలమనేరు), కుప్పంలో (ప్రభుత్వ డిగ్రీ కళాశాల, కుప్పం), జిల్లా కేంద్రంలో పనిచేస్తూ ఇతర జిల్లాలో పోస్టల్ బ్యాలెట్‌కు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు (కలెక్టరేట్) లో పోస్టల్ బ్యాలెట్ సద్వినియోగం చేసుకునేలా ఏర్పాట్లు చేశామని జిల్లా ఎన్నికల అధికారి వివరించారు.

కూటమి కోవర్ట్!



ప్రశాంతమైన పుంగనూరులో అల్లర్లు సృష్టించేందుకు 'కూటమి' సరికొత్త కుట్రలకు తెరతీసింది. బీసీవై పార్టీని పావుగా వాడుకుని పెద్దిరెడ్డి కుటుంబంపై బురదజల్లేందుకు యత్నిస్తోంది. అందులో భాగంగా రామచంద్రయాదవ్‌ను ముందుకు తోసి రాజకీయంగా లబ్ధి పొందాలని కుయుక్తులు పన్నుతోంది. ఈక్రమంలోనే ప్రచారం పేరుతో అడుగడుగునా వైఎస్సార్‌సీపీ శ్రేణులను రెచ్చగొడుతూ.. దాడులకు పాల్పడుతోంది. టీడీపీ ఉచ్చులో చిక్కుకున్న స్వయం ప్రకటిత నేత..బీసీవై అభ్యర్థి అడ్డదారుల్లో సానుభూతి పొందేందుకు ఆరాటపడుతున్నారు. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ భయానక వాతావరణం కల్పించేలా దాడులకు దిగుతున్నారు.

- పుంగనూరులో అల్లర్లకు ఆజ్యం
- బీసీవైని పావుగా వాడుతున్న టీడీపీ
- సానుభూతికోసం దాడులకు తెగబడిన రామచంద్రయాదవ్
- పెద్దిరెడ్డి కుటుంబంపై నెపం నెట్టేందుకు కుట్ర

సాక్షి, చిత్తూరు : మంత్రి, వైఎస్సార్‌సీపీ పుంగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబమే టార్గెట్‌గా చంద్రబాబు, బీజేపీ, జనసేన పార్టీలు కుట్రలకు పాల్పడుతున్నాయి. అందులో ప్రత్యక్షంగా టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చల్లా రామచంద్రారెడ్డిని పరోక్షంగా బీసీవై అభ్యర్థి రామచంద్రయాదవ్‌ను వినియోగించుకుంటున్నాయి. వారి ప్లాన్ ప్రకారమే రామచంద్రయాదవ్ సదుం మండలం ఎర్రాతివారిపల్లెకు వెళ్లినట్లు సమాచారం. ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా, అధికారుల అనుమతి లేకుండా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి స్వగ్రామానికి వెళ్లి దాడులకు పాల్పడ్డారు. ముందుగా సిద్ధం చేసుకున్న ప్రణాళిక ప్రకారమే మైకులు, డీజే పాటలతో భయానక వాతావరణం సృష్టించారు. దీనిపై ప్రశ్నించిన గ్రామస్తులతో దౌర్జన్యానికి దిగారు. రాళ్లతో దాడి చేసి అల్లర్లు సృష్టించారు. చివరకు తమ వాహనాలకు తామే నిప్పంటించుకుని, మంత్రి పెద్దిరెడ్డి అనుచరులే విధ్వంసం చేశారని ఆరోపణలు గుప్పించారు. వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై తప్పుడు కేసులు నమోదు చేయించారు. దీనిపై ఎల్లోమీడియాలో విస్తృతంగా ప్రచారం చేయించారు.

ప్రణాళిక ప్రకారం

ఎర్రాతివారిపల్లెలో ఘటన జరిగిన వెంటనే చంద్రబాబు, టీడీపీ అభ్యర్థి చల్లా బాబు, బీజేపీ రాజంపేట ఎంపీ అభ్యర్థి కిరణ్‌కుమార్‌రెడ్డి స్పందించారు. బీసీవైకి మద్దతుగా సంఘీభావం తెలిపారు. పెద్దిరెడ్డి కుటుంబంపై విమర్శలు గుప్పించారు. ఇదంతా పక్కా ప్రణాళికతోనే చేసినట్లు తెలుస్తోంది. బీసీవై అభ్యర్థి రామచంద్రయాదవ్‌ను ముందుకు తోసి మొత్తం వ్యవహారం నడిపించినట్లు సమాచారం.

ఉద్దేశపూర్వకంగానే ఉల్లంఘనలు

బీసీవై పార్టీ అభ్యర్థి బోడే రామచంద్ర యాదవ్ ఈ నెల 26వ తేదీన చౌడేపల్లె మండలంలో బైక్ ర్యాలీ చేపట్టారు. చౌడేపల్లె బస్టాండ్ సర్కిల్ వద్ద సాయంత్రం బహిరంగ సభ నిర్వహించారు. అయితే, వాస్తవంగా సభ కోసం చారాల రోడ్డు వద్ద నిర్వహించేలా అనుమతి తీసుకున్నారు. కానీ బస్టాండ్ సర్కిల్‌లో సమావేశం నిర్వహించారు. దీనిపై చౌడేపల్లె పోలీసులు కేసులు నమోదు చేశారు.

ఆవేదనలో బాధితులు

ఎన్నికల అధికారుల అనుమతి లేకుండానే రామచంద్రయాదవ్ ఎర్రాతివారి పల్లెలో ప్రచారానికి వచారు. ఈ సందర్భంగా బీసీవై కార్యకర్తలే రాళ్లు, మారణాయుధాలుతో గ్రామస్తులపై దాడి చేసి పలువురిని గాయపరిచారు. ఉద్దేశపూర్వకంగానే రామచంద్రయాదవ్ అనుచరులు దాడులకు తెగబడ్డారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

బోడె బరితెగింపు ఇదీ..

- బీసీవై పుంగనూరు అభ్యర్థి బోడె రామచంద్ర యాదవ్‌పై ఇప్పటి వరకు సుమారు 30 కేసులు ఉన్నాయి. దాడులు, ఎక్సైజ్ కేసులతోపాటు గుజరాత్., మహారాష్ట్రలో చెక్ బౌన్స్ కేసులు కూడా నమోదయ్యాయి.
- 2019 ఎన్నికల సందర్భంగా పుంగనూరు వాసులకు ఓటుకు రూ.2వేలు చెల్లిస్తానంటూ టోకెన్లు పంపిణీ చేశారు. తాను గెలిచిన వెంటనే ఇంటి వద్దకు వచ్చి రూ.2వేలు పొందాలని హామీ ఇచ్చారు. అప్పట్లో పోలీసులు దీనిపై 6 కేసులు నమోదు చేశారు.
- గత ఏడాది రామచంద్రయాదవ్ పుంగనూరులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద విలేకరుల సమావేశం నిర్వహించి మంత్రి పెద్దిరెడ్డిని అనుచిత వ్యాఖ్యలతో దూషించారు. దీంతో వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, పెద్దిరెడ్డి అభిమానులు ఆగ్రహించి రామచంద్రయాదవ్ ఇంటిపై దాడి చేశారు. అందులో పెద్దగా ఆస్తి నష్టం జరగకపోయినా, తన అనుచరులతో వస్తువులు ధ్వంసం చేయించి వైఎస్సార్‌సీపీ శ్రేణులపై కేసులు పెట్టించారు. తనపై హత్యాయత్నం చేశారని ఆరోపించారు. జరిగిన నష్టానికి ఇన్సూరెన్స్ సైతం క్లెయిమ్ చేసుకుని మిన్నకుండి పోయారు.
- గత ఏడాది పోలీసుల అనుమతి లేకపోయినా సదుంలో రైతు సదస్సు పేరిట ఏర్పాట్లు చేసి నానా యాగీ చేశారు . తమ సదస్సును వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు అడ్డుకుంటున్నారని ఆరోపిస్తూ మంత్రి పెద్దిరెడ్డి కుటుంబంపై తీవ్ర విమర్శలు చేశారు.
- సంక్రాంతి పండుగ పేరుతో, మహిళలకు చీరలు పంపిణీ చేస్తామని ప్రకటించారు. ఆ సందర్భంగా దుస్తులతోపాటు మద్యం బాటిళ్లు పంపిణీ చేస్తూ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుబడ్డారు. దీనిపై అప్పట్లో పోలీసులు ఐదు కేసులు నమోదు చేశారు.
- ఈ ఏడాది జనవరి 14న ఎన్నికల కోసం గుజరాత్ నుంచి సుమారు 10వేల గోడ గడియారాలు తెప్పించారు. సీఆర్‌పీఎఫ్ బలగాలు ఉండే ఇంట్లో దాచి ఉంచారు. వాటిని మద్యం బాటిళ్లతో కలిపి పంపిణీకి యత్నించారు. దీన్ని పోలీసులు భగ్నం చేసి, కేసులు నమోదు చేశారు.
- ఇటీవల పుంగనూరు మండలం మాగాంళ్లపల్లెలో బీసీవై వర్గీయులే ఉద్దేశపూర్వకంగా వైఎస్సార్‌సీపీ కార్యకర్తలపై దాడికి దిగారు. పైగా వైఎస్సార్‌సీపీ వారిపైనే తప్పుడు కేసులు బనాయించారు.
- తనకు ప్రాణహాని ఉందని నానా యాగీ చేస్తూ రాజకీయంగా ఎదిగేందుకు అడ్డదారులు తొక్కే ప్రయత్నాలు చేశారు. అందుకు అవసరమైన వీడియో క్లిప్పింగ్‌లను సేకరించుకుని, కేంద్రానికి ఫిర్యాదు చేశారు. కేంద్రంలో కొందరి సహకారంతో వై ప్లస్ కేటగిరీలో సీఆర్‌పీఎఫ్ భద్రత పొందారు.
- రాజకీయంగా ఎదిగేందుకు మంత్రి పెద్దిరెడ్డి కుటుంబాన్ని టార్గెట్ చేశారు. వారిపై ఆరోపణలు చేయడం, దాని ద్వారా సోషల్ మీడియా, పచ్చ పత్రికలతో పబ్లిసిటీ చేయించుకునేందుకు కుట్రలు, వికృత చేష్టలకు తెరతీశారు.

క్లుప్తంగా

కాణిపాకంలో పెరుగుతున్న భక్తుల రద్దీ

కాణిపాకం: కాణిపాకంలో భక్తుల రద్దీ పెరుగుతోంది. వేసవి సెలవుల కారణంగా వరసిద్ధి వినాయక స్వామి సన్నిధికి వచ్చే వారి సంఖ్య అధికమవుతోంది. రాష్ట్ర ప్రజలే కాకుండా తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి కూడా భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. ఎండ తీవ్రత కారణంగా ఉదయం వేళల్లో ఆలయానికి భక్తుల తాకిడి అధికంగా ఉంది. తర్వాత సాయంత్రం సమయంలో భక్తులు కిక్కిరిసిపోతున్నారు. అయితే ఎండ తీవ్రత నేపథ్యంలో ఆలయ అధికారులు ముందస్తు ఏర్పాట్లు చేయడంతో భక్తులు ఇబ్బంది లేకుండా దర్శనం చేసుకుంటున్నారు.

అల్లర్ల కేసులో 9 మంది బీసీవై నాయకులకు రిమాండ్

సదుం: మండలంలో చోటుచేసుకున్న అల్లర్ల కేసులో 9 మంది బీసీవై నాయకులను రిమాండ్‌కు తరలించినట్టు పోలీసు అధికారులు తెలిపారు. సోమవారం ఎర్రాతివారిపల్లెలో అనుమతి లేకుండానే బీసీవై నాయకులు ప్రచారానికి వెళ్లి రెచ్చగొట్టడంతో వివాదం రేగిన సంగతి తెలిసిందే. ఈసందర్భంగా చోటుచేసుకున్న తీవ్ర ఘర్షణ, హత్యాయత్నం, దౌర్జన్యం తదితర కేసులకు సంబంధించి అనిల్‌కుమార్ రెడ్డి, వెంకటేష్, ఓంప్రకాష్, విశ్వనాథం, వేణుగోపాల్ రెడ్డి, కృష్ణదుర్గ, వెంకటాచలపతి, సుబ్రమణ్యం, నవీన్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించామన్నారు. అలాగే వైఎస్సార్ సీపీకి చెందిన 9 మందిని కూడా రిమాండ్‌కు తరలించామన్నారు.

మైనారిటీ గురుకులంలో ప్రవేశానికి దరఖాస్తులు

చిత్తూరు కలెక్టరేట్ : జిల్లాలోని మైనారిటీ గురుకుల పాఠశాలలో 5,6,7,8 తరగతుల్లో అడ్మిషన్లకు ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని చిత్తూరు మైనారిటీ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ఆంజనేయరాజు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ మురకంబట్టు వద్ద ఉన్న మైనారిటీ బాలికలు, వైఎస్సార్ కడప జిల్లా రామాంజనేయపురంలోని బాలుర మైనారిటీ గురుకుల పాఠశాలల్లో అడ్మిషన్లకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. విద్యార్థులు సంబంధిత పాఠశాలల్లో దరఖాస్తులు అందించి ప్రవేశం పొందవచ్చని సూచించారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ

పుంగనూరు : జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో టీడీపీ, జనసేన నుంచి నేతలు, కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. బుధవారం అందులో భాగంగా పుంగనూరు మండలం అలసాపురానికి చెందిన ఎంపీటీసీ మాజీ సభ్యుడు వెంకటమరణతోపాటు 60 మంది మంత్రి, ఎమ్మెల్యే అభ్యర్థి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. అలాగే పట్టణానికి చెందిన మాజీ కౌన్సిలర్లు షాజహాన్‌బాషా, ఆదినారాయణ, ఆయన సతీమణి వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి మంత్రి పెద్దిరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈక్రమంలోనే మటన్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు అన్సర్, కార్యదరిశ భక్షు, మౌలా, ఖాజా, బావాజీ, అలీమ్, సలీం, ఫారుక్ ఆధ్వర్యంలో 30 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ అక్కిసాని భాస్కర్‌రెడ్డి, పీకేఎం ఉడా చైర్మన్ వెంకటరెడ్డి యాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు కొత్తపల్లి చెంగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ అలీమ్‌బాషా, కౌన్సిలర్లు కొండవీటి గంగులమ్మ, పూలత్యాగరాజు, రాష్ట్ర జానపద కళల సంస్థ అధ్యక్షుడు కొండవీటి నాగభూషణం, సీమ జిల్లాల మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఫకృద్దీన్‌షరీఫ్, వక్ఫ్ బోర్డు జిల్లా చైర్మన్ అమ్ము , మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ ఆవుల అమరేంద్ర, నాయకులు మమ్ము, అస్లాంమురాధి, అమ్ముకుట్టి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీతో దళితుల అభ్యున్నతి

కార్వేటినగరం : వైఎస్సార్‌సీపీతోనే దళితుల అభ్యున్నతి సాధ్యమని డిప్యూటీ సీఎం నారాయణ స్వామి తెలిపారు. బుధవారం మండలంలోని కొటార్వేడు దళితవాడలో జనసేనకు చెందిన 30 కుటుంబాలవారు బుజ్జి ఆధ్వర్యంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ ప్రజల కష్టసుఖాలు తెలియని జులాయి పార్టీ జనసేన అని, చంద్రబాబు విదిలించే ఎంగిలి మెతుకుల కోసం ఎదురు చూసే ఈ పార్టీలో దళితులకు న్యాయం జరగదని గుర్తించామన్నారు. పేదల బతుకుల్లో వెలుగులు నింపుతున్న వైఎస్సార్‌పీలోనే తమకు న్యాయం జరుగుతుందని తెలిపారు.

40 కుటుంబాల చేరిక


మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన టీడీపీ నేతలు వెంకటరమణ, పక్కన శ్రీనాథరెడ్డి, అనీషారెడ్డి


పుంగనూరు : మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన మటన్ వ్యాపారులు

గంగవరం : మండలంలోని చౌడిరెడ్డిపల్లె పంచాయతీకి దాదాపు 40 మంది తమ కుటుంబాలతో సహా టీడీపీ వీడి ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరిలో జనార్ధన్‌రెడ్డి, శ్రీధర్ రెడ్డి, సుధాకర్, సుబ్రమణ్యం, శ్రీహరిరెడ్డి, కురప్పల్లి భాస్కర, రాజు, చంద్రారెడ్డి, గంగప్ప, రెడ్డెప్ప, భాస్కర్, రవికుమార్, శివయ్య, శ్రీనివాసులు, చంద్రశేఖర్‌రెడ్డి, నాగప్ప, వెంకటరమణ, గంగాధర, జె.శ్రీనివాసులు, హరి, వి.భాస్కర, కదిరప్ప, వి.రెడ్డెప్ప, హరిబాబు, జి.రెడ్డెప్ప, శ్రీనివాసులు, చంద్రప్ప, హరి, జి.రెడ్డెప్ప, బి.రవి, బాల, మణి, మంజునాథ్, యువరాజ్, నాగేష్, ప్రసన్నకుమార్, నిడిగుంట హరి, పి.సుబ్రమణ్యం, మహేంద్ర, గజేంద్ర, రామకృష్ణప్ప తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మహన్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రహ్లాద, నాయకులు చంద్రప్ప, శ్రీరాములురెడ్డి, గిరిరాజారెడ్డి, చలపతిరెడ్డి, బైరెడ్డి, చెంగల్రాయరెడ్డి, నారాయణప్ప, రామకృష్ణారెడ్డి, రామప్ప పాల్గొన్నారు.


మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ షాజహాన్‌బాషా

పెద్దపంజాణిలో..

పెద్దపంజాణి: మండలంలోని మద్దలకుంట గ్రామానికి చెందిన సుబ్రమణ్యం, సుధాకర్, సతీష్, రెడ్డిప్రసాద్ తమ అనుచరులతో వైఎస్సార్‌సీపీలో చేరారు. వీరికి ఎమ్మెల్యే వెంకటేగౌడ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.


మంత్రి పెద్దిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన మాజీ కౌన్సిలర్ ఆదినారాయణ దంపతులు

చిత్తూరులో..

చిత్తూరు కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ మైనారిటీ నాయకులు నౌషద్, నవాజ్‌ల ఆధ్వర్యంలో మిట్టూరుకు చెందిన పలువురు టీడీపీ నాయకులు పార్టీలో చేరారు. బుధవారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో వారికి చిత్తూరు ఎమ్మెల్యే అభ్యర్థి విజయానందరెడ్డి కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరినవారిలో టీడీపీ నగర మైనారిటీ విభాగ కార్యనిర్వాహక కార్యదర్శులు సర్దార్, మహబూబ్ కుట్టి, కమిటీ సభ్యులు షేక్ సర్దార్‌తో పాటు కార్యకర్తలు క్రాంతిసాయి, సాయి తేజ, అల్తాఫ్, షేక్ జరీమా, షేక్ అమ్ములు, షేక్ సజిదా, హనీఫ్, మహమ్మద్‌రఫీ ఉన్నారు. అలాగే గుడిపాల మండలం వెంగమాంబపురం గ్రామానికి చెందిన వైఎస్సార్‌సీపీ నాయకులు ఆకాష్, నవీన్, రాజగంభీరం, సంపత్, సబాలయన్ ఆధ్వర్యంలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బకాయ్య, జార్జ్, కుప్పన్, జయసెల్వన్, దయాలన్, దాస్, అన్బు, పాల్‌రాజ్, దినకర్ ఉన్నారు.


పార్టీలో చేరిన జనసేన నేతలతో ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి


పార్టీలో చేరిన నగర టీడీపీ నాయకులతో విజయానందరెడ్డి


ఎమ్మెల్యే వెంకటేగౌడ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన చౌడిరెడ్డిపల్లెవాసులు


పార్టీలో చేరిన వెంగమాంబపురం వాసులతో విజయానందరెడ్డి

ఉద్యోగాలపై టీడీపీ తప్పుడు ప్రచారం


సోమచంద్రారెడ్డి, మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు

పలమనేరు : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చాక ఉద్యోగాలు రాలేదని టీడీపీ ప్రచారం చేస్తోందని మేధావుల ఫోరం జిల్లా అధ్యక్షుడు సోమచంద్రారెడ్డి మండిపడ్డారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలో పోలీస్ కానిస్టేబుల్ పోస్టులు 6,100, ఎస్‌ఐలు 411, సచివాలయాల్లో 13,400, గ్రూపు–1లో 173, గ్రూపు2లో 897, డిగ్రీ కళాశాల అధ్యాపకులు 240, జూనియర్ కళాశాల అధ్యాపకులు 47, పాలిటెక్నిక్ లెక్చరర్లు 99, డీవైఈఓ 38, అటవీశాఖలో 54,ఉద్యానశాఖలో 39, అసిస్టెంట్ ఇంజినీర్లుగా 35, ఏఈఈలు 23, మెడికల్ ఆఫీసర్లు 59, మెడికల్ స్టాఫ్‌గా 6వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్లు వివరించారు. అలాగే ప్రైవేటు రంగంలో సైతం వేలాది ఉద్యోగాల ద్వారా యువతకు ఉపాధి కల్పించారని చెప్పారు.

గతంలో ఎన్నడూ లేని విధంగా వైఎస్సార్‌సీపీ పాలనలో 2024 డీఎస్సీలో 6,100 పోస్టులను ఇచ్చారనే విషయాన్ని ప్రజలు గమనించాలని కోరారు. ఇన్ని చేసినా ఉద్యోగాలు ఇవ్వలేదని చంద్రబాబు జనాన్ని ఏమార్చుతున్నారని, దీన్ని మేధావులు, యువత తప్పకుండా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

COACHING

■SA - English Offline Batch (AP-DSC) English Classes by JAN Sir. 40 days. JAN's Academy, Nalgonda. For Details Contact : 70139 43445 (నూతన బ్యాచ్ ప్రారంభం)

DIRECT FINAL YEAR

■Last Chance: 10th, Inter, Direct Degree (Disc), BA, B.Com, B.Sc, BBA, BCA, BMLT, DMLT,B.Tech,Diploma,MA,M.Com,M.Sc, MBA,MCA Regular/lateral entry.9381287629

Real Estate

FLATS FOR SALE

■ Radheshyam Residency, Flat No. 126,3 BHK, East Facing, 1st Floor, Beside Guestline Hotel, Karakambadi Road, Tirupati, ✆ 9398936098.

BUSINESS SERVICE

BUSINESS OFFER

■ద్వారకా ఎంటర్‌ప్రైజెస్ పేపర్ ప్లేట్స్ & LED మిషిన్స్‌పై ప్రతినెల అధిక ఆదాయం, అద్భుత అవకాశం, ఉచిత ముడి పదార్థాలు, 100% తిరిగి కొనుగోలు. 9310515624, 8800496710

FOR SALE

■ఐస్‌క్రీమ్, కూల్ డ్రింక్ షాపులకు ఫ్రీజర్ బాక్సులు అమ్మకమును కలవు. Blue Star 500L, Elanpro 580L కావలసినవారు సంప్రదించండి. ✆ 8892425402

Wanted

■స్పాట్ జాయినింగ్. SSC/ITI అభ్యర్థులకు రైల్వేస్‌లో & Degree వాళ్లకు సూపర్‌వైజర్ జాబ్స్ కాంట్రాక్ట్ పద్ధతి ద్వారా కలవు. జీ: 21,000 రూం,ఫుడ్ సౌకర్యం. 8297922999.

■తిరుపతి వరదరాజ స్వామి గుడి వద్ద నున్న పెట్రోల్ బంక్ నందు పనిచేయుటకు పంపు బాయ్స్ కావలెను. సంప్రదించండి సెల్: 94922 35378.

■MEME వర్క్స్ సూపర్ వైజర్స్ & బ్లాక్-కో ఆర్డినేటర్స్ మరియు అగ్రికల్చర్ ప్రాజెక్ట్ నందు పనిచేయుటకు 10th, ఇంటర్, డిగ్రీ చదివిన వారు కావలెను. జీతం: 15 వేలు నుండి 30 వేలు. సంప్ర: 9000501816, 9391835409.

■సెక్యూరిటీగార్డ్స్ 10th చదివిన వారు నెల్లూరు, నాయుడుపేట పరిసరాలలో అర్జెంట్‌గా కావలయును. జీతం: 13000 + PF + ESI కలదు. 12గంటలు సంప్రదించండి: 99089 54793, 91103 39912.

■మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారానికి 3500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. సంప్ర: 9985193111,9573933520.

■ Urgently Required Office Assistant & One Computer Operator for a Reputed Pvt Company in Lakshmipuram Circle. Send your Resume to: 9154355625.

■పంజాబి టాప్స్ కుట్టుటకు మగటైలర్స్ కావలెను. పీస్ రేట్ ప్రకారం, రోజుకి ఎన్ని కుట్టగలిగితే అన్ని ఇవ్వబడును.(ఒకటాప్‌కి రూ.140 -180.తిరుపతి,9182722085, 9885596713.

■సెక్యూరిటీగార్డ్స్ కావలెను.నెల్లూరు,సూళ్లూరుపేట, హైదాపురం, కలిదేరు, గూడూరు,నాయుడుపేట ఏరియాలలో రూము+భోజన వసతి, 12గం॥లు డ్యూటీ. 45సం॥లోపుమగవారు మాత్రమే. 7288004466.

■ Shopలో పనిచేయుటకు అమ్మాయి కావలెను. No Qualification, Exide బ్యాటరీ షాప్, రామానుజ సర్కిల్, రేణిగుంట రోడ్, తిరుపతి. సంప్ర: 9502394725

■ తిరుపతిలో ప్రముఖ రెస్టారెంట్ (Tirupati) నందు పనిచేయుటకు Cashier and Stewards కావలెను. (Boys and Girls) సంప్ర: 9989336738

■మా కంపెనీలో పనిచేయుటకు 100 మంది స్త్రీలు, 50 మంది పురుషులు అర్జెంటుగా కావలెను. ఫ్రీ రూం+జీతం 21,000 వరకు. డైరెక్ట్ జాబ్, స్పాట్ జాయినింగ్. Ph:- 9966310431

■ప్రముఖ కంపెనీలో పార్ట్ టైం మాన్యువల్ రైటింగ్ వర్క్ చేయుటకు స్త్రీ/పు కావలెను. వీక్లీ పేమెంట్స్ 3500/- మీ పేరు, అడ్రస్ కాల్/ వాట్సాప్ చేయగలరు. 90596 63584, 95026 15217

■త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీ.18K. Ph: 9640400073 / 9160900024

■తిరుపతి హోంకేర్ సర్వీసెస్ శ్రీమంతుల ఇళ్లలో పనిచేయుటకు, పెద్దవారిని, పేషెంట్లను చూసుకొనుటకు వర్కర్స్ 24/7 కావలెను. జీ: 15,000/- 18000/- సంప్ర: 8121740921, 8125089175

నాలుగులైన్ల ప్రకటనకు : రూ. 375/-
అదనపు లైనుకు : రూ. 90/-
ప్రతి ప్రకటనపై G.S.T 5% అదనం
Contact
9705444178
9951602970

గమనిక

ఈతకు వెళ్లి యువకుడి మృతి


బావిలో నుంచి మృతదేహాన్ని బయటకు తెస్తున్న ఫైర్‌సిబ్బంది (ఇన్‌సెట్) రమేష్ మృతదేహం

చౌడేపల్లె : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల సమీపంలోని ఓ బావిలో ఈతకు వెళ్లి ఓ యువకుడు మృతి చెందిన ఘటన బుధవారం జరిగింది. వివరాలు.. తిరుపతి జిల్లా పాడిపేటకు చెందిన ఎస్. రమేష్(39) చౌడేపల్లె జాతర చూసేందుకు తన బంధువు ఉదయ్‌కుమార్ ఇంటికి మంగళవారం వచ్చాడు. తిరుపతిలో ఓ ప్రైవేట్ కంపెనీలో టెక్నీషియన్‌గా పనిచేసే రమేష్ బుధవారం గంగమ్మ దర్శనం తర్వాత ఓ వ్యవసాయ బావిలో ఈత కొట్టేందుకు దిగాడు. అనుకోకుండా నీట మునిగిపోయాడు. ఎంతసేపటికి రమేష్ తిరిగి ఇంటికి రాకపోవడంతో ఉదయ్‌కుమార్ పరిసర ప్రాంతాల్లో వెతికాడు. రమేష్ బైక్, దుస్తులు, చెప్పులను బావి దగ్గరు గుర్తించి గాలింపు చేపట్టాడు. దీనిపై సమాచారం అందుకున్న ఫైర్ ఆఫీసర్ సుబ్బరాజు, తన సిబ్బంది సురేష్‌బాబు, లోకేష్‌రెడ్డి, కేశవలతో కలిసి ఘటనా స్థలానికి చేరుకుని బావిలో గాలింపు చర్యలు చేపట్టారు. ఎట్టకేలకు మృతదేహాన్ని వెలికితీశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఆగమోక్తంగా గురు సంక్రమణ ఉత్సవం


పూజలు చేస్తున్న అర్చకులు

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వరాలయంలో శ్రీగురుదక్షిణామూర్తికి బుధవారం ఆగమోక్తంగా గురు సంక్రమణ ఉత్సవం నిర్వహించారు. గురువు (బృహస్పతి) మేషరాశి నుంచి వృషభరాశికి ప్రవేశించిన సందర్భంగా ఈ పూజలు నిర్వహించారు. సాయంత్రం 7గంటలకు వేదపండితులు అంకురార్పణ, వాస్తుశాంతి, కలశస్థాపన, పూర్ణాహుతి, హోమం, నైవేద్యం, దీపారాధన నిర్వహించారు. అంతకుముందు గురుదక్షిణామూర్తికి విశేష పూజలు నిర్వహించారు. ఈఓ ఎస్వీ నాగేశ్వరరావు పాల్గొన్నారు. అదే విధంగా పట్టణంలోని పుష్పగిరిమఠంలో కూడా శ్రీజయనేది సేవా ట్రస్టు ఆధ్వర్యంలో గురుదక్షిణామూర్తికి పూజలు నిర్వహించారు. పురపాలక సంఘ కమిషనర్ రమేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయం


ఎన్నికల ప్రచారంలో మంత్రి రోజా

- చంద్రబాబు మేనిఫెస్టో తేలిపోయింది
- ఒక్కసారే మోసపోతాం, మళ్లీ మళ్లీ కాదంటున్న జనం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి ఆర్కే రోజా

పుత్తూరు: జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభంజనం ఖాయమని మంత్రి, వైఎస్సార్‌సీపీ నగరి ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్కే రోజా స్పష్టంచేశారు. బుధవారం మున్సిపాలిటి 21వ వార్డు చెర్లోపల్లి, ఏఎడబ్ల్యూ, దళితవాడ, శాంతినగర్, చిన్నరాజుకుప్పం, రాజులకండ్రిగ గ్రామాల్లో మంత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పట్టారు. ఈ సందర్భంగా చంద్రబాబు మేనిఫెస్టో నమ్మే విధంగా లేదని ప్రజలు తేల్చి చెప్పారు. ఇచ్చిన వాగ్దానాలు నిలబెట్టుకున్న వైఎస్సార్‌సీపీ వెంటే తాము నడుస్తామని స్పష్టం చేశారు. అనంతరం మంత్రి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధి కార్యక్రమాలు కలిగిన కరపత్రాలను అందజేసి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జగనన్న నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ఎంత బలంగా ఉందో చంద్రబాబుకు తెలుసునని, అందుకే జనసేన, బీజేపీతో పొత్తుపెట్టుకున్నారని తెలిపారు. అంతర్గతంగా కాంగ్రెస్‌తోనూ లాలూచీపడ్డాడని ఆరోపించారు. అయినా లాభం లేదని మేనిఫెస్టోలో సాధ్యంకాని హామీలు గుప్పించి ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారని అన్నారు. ప్రజలు దానిని సైతం తిప్పికొడుతున్నారని చెప్పారు. విశ్వసనీయత ఉన్న వైఎస్సార్‌సీపీ వెంటే ప్రజలు ఉన్నారని, ఎన్నికల్లో జగనన్న మరో ప్రభంజనం సృష్టించడం తథ్యమని స్పష్టం చేశారు. నగరి నుంచి తనను ముచ్చటగా మూడోసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ హరి, కౌన్సిలర్లు జ్యోతి, జయలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు ఈశ్వరయ్యయాదవ్, మునయ్య, శివయ్య, మనోహర్‌రెడ్డి, వెంకటేశన్‌రెడ్డి, కంచి సుబ్రమణ్యం, మనోహర్, కుమార్, వెంకట్‌రెడ్డి, గోపాల్, హరినాధరెడ్డి, నారాయణరెడ్డి, పెద్దమ్మ, చిన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే జనరంజక పాలన


ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం నారాయణస్వామి

వెదురుకుప్పం : జగనన్నతోనే జనరంజక పాలన సాధ్యమని డిప్యూటీ సీఎం నారాయణస్వామి కొనియాడారు. బుధవారం మండలంలోని బొమ్మయ్యపల్లె పంచాయతీలో ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. డిప్యూటీ సీఎం మాట్లాడుతూ టీడీపీలో దళితులకు నిరాదరణ ఎదురవుతోందన్నారు. గతంలో చంద్రబాబు దళితులుగా ఏవరైనా పుట్టాలని కోరుకుంటారా.. అని హేళన చేసి మాట్లాడిన మాటలు కలచివేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. చంద్రబాబు బాటలోనే ఆయన సతీమణి భువనేశ్వరి, చింతమనేని, ఆది నారాయణరెడ్డి తదితరులు అనేకమార్లు దళితులతో చులకన భావంతో వ్యవహరించారని ఆరోపించారు. టీడీపీలోని దళిత నేతలు ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. అడుగడుగునా దళితుల పట్ల వివక్ష చూపుతూ అణగదొక్కుతున్న టీడీపీకి తగిన బుద్ధిచెప్పే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. జగనన్న పాలనలో ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లోనూ గుర్తింపు తీసుకొచ్చి రాష్ట్రంలోని బీసీ, ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రగతికి బాటలు వేశారని వెల్లడించారు. బీసీ వర్గాల్లో నలుగురిని రాజ్యసభకి పంపి, ఇద్దరికి ఎమ్మెల్సీ పదవితో పాటు ఒకరికి డిప్యూటీ సీఎం పదవి ఇచ్చిన ఘనత జగన్‌దేనన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో 175 అసెంబ్లీ స్థానాలకు గానూ 52 సీట్లను బీసీలకే కేటాయించినట్లు తెలిపారు. చంద్రబాబు గతంలో ఏనాడైనా ఇలా చేశారా అంటూ ప్రశ్నించారు. కనీసం ఒక్క వెనకబడిన కులానికి చెందిన వారిని అయినా రాజ్యసభకు పంపారా అంటూ మండిపడ్డారు. ఎన్నికలప్పుడే బాబుకి ఎస్సీ, ఎస్టీ, బీసీలు గుర్తుకొస్తారని విమర్శించారు. చంద్రబాబు ఇచ్చిన వాగ్దానాలను ఏనాడూ నెరవేర్చలేదని స్పష్టం చేశారు. 2014 ఎన్నికల్లో 600 పైచిలుకు హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క హామీని కూడా నెరవేర్చకుండా ప్రజలను వంచించారని విమర్శించారు. ఇప్పుడు మళ్లీ అలవికాని హామీలతో ప్రజలను మళ్లీ మోసం చేసే ప్రయత్నంలో బాబు ఉన్నారని చెప్పారు. రాష్ట్ర బడ్జెట్ రూ. 2.5 లక్షల కోట్లు అయితే బాబు ప్రకటించిన మేనిఫెస్టో రూ. 12లక్షల కోట్లు అవుతుందని ఇది సాధ్యమవుతుందా.. ప్రజల గమనించాలని సూచించారు.

వేసవిలో మెరుగైన సేవలు


కంట్రోలర్ ప్రభాకర్‌యాదవ్‌కు ప్రశాంసా పత్రం అందిస్తున్న కడప ఈడీ

తిరుపతి అర్బన్: వేసవి నేపథ్యంలో ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నట్లు ఆర్టీసీ కడప జోన్ ఈడీ గిడుగు వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం ఆయన తిరుపతి సెంట్రల్ బస్టాండ్‌ను పరిశీలించారు. ఈ ఏడాది మార్చిలో తిరుమలలో ఓ చిన్నారి అదృశ్యం అయిన సంఘటనకు సంబంధించి నిందితురాలు ఆచూకీని పోలీసులకు తెలియజేసిన కంట్రోలర్ ఆవుల ప్రభాకర్ యాదవ్‌కు ప్రశాంసాపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రజారవాణా అధికారి చెంగల్‌రెడ్డి పాల్గొన్నారు.

